

ఓట్ల పరిశీలన సక్రమంగా నిర్వహించాలి

ప్రత్యేకాధికారి స్వామినాధం

ప్రజాశక్తి - పెనుమంట్ర

ఓటర్ల నమోదు, తొలగింపుల ప్రక్రియ పూర్తిస్థాయిలో సక్రమంగా నిర్వహించాలని నియోజకవర్గ ఎన్నికల ప్రత్యేకాధికారి స్వామినాధం అన్నారు. శనివారం తహశీల్దార్ కార్యాలయంలో ఎన్నికల రికార్డులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్వామినాధం మాట్లాడుతూ రికార్డుల్లో తొలగింపు ఎందుకు చేశారు, నమోదు ఎంత వరకు పూర్తి చేశారనే విషయాలు తహశీల్దార్ దండు అశోక్ వర్మను అడిగి తెలుసుకున్నారు. ఓటరు నమోదు తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు.



వికలాంగునితో మాట్లాడుతున్న లోకేష్



లోకేష్కు వరి కంకులతో స్వాగతం పలుకుతున్న గన్ని

జగన్ హయాంలో కార్పొరేషన్లు నిర్వీర్యం

బిసిలను విస్మరించిన వైసిపి

యాదవులకు, రజకులకు అండగా ఉంటాం

'ఆదరణ' ద్వారా కులవృత్తులను కాపాడుతాం

యువగళం పాదయాత్రలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్

202వ రోజు ఉంగుటూరు నియోజకవర్గంలో సాగిన యాత్ర

టిడిపిలోకి పలువురు వైసిపి సీనియర్ నేతలు

ప్రజాశక్తి - ఉంగుటూరు

సిఎం జగన్ యాదవులతో పాటు అన్ని బిసి కులాలను తీవ్ర నిర్లక్ష్యం చేశారని టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ విమర్శించారు. యువగళం పాదయాత్ర 202వ రోజు శనివారం ఏలూరు జిల్లా ఉంగుటూరు నియోజకవర్గంలో సాగింది. ముందురోజు తూర్పుగోదావరి జిల్లాలో సాగిన యాత్ర ఉదయం 11 గంటలకు ఏలూరు జిల్లాలోకి ప్రవేశించింది. ఈ సందర్భంగా టిడిపి జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు, పార్టీ ముఖ్య నేతలు, నాయకులు, కార్యకర్తలు లోకేష్కు ఘన స్వాగతం పలికారు. తొలుత నీలాద్రిపురంలో యాదవులు లోకేష్ను కలిసి తమ సమస్యలపై వినతిపత్రం అందించారు. యాదవులకు ఉచితంగా గొర్రెలు పంపిణీ చేయాలని, మేత, దాణా కోసం కొంత భూమి కేటాయించాలని, రెయిన్ కోట్లు, దోమ తెరలు అందించాలని, 50 ఏళ్లు దాటిన గొర్రెల కాపరులకు ప్రత్యేక పెన్షన్ ఇవ్వాలని, వర్షాకాలంలో గొర్రెలకు వచ్చే దొమ్మ రోగాలకు ఉచితంగా మందులు పంపిణీ చేయాలని, కూలిపనుల్లేక యాదవ మహిళలు దుర్భర జీవితం గడుపుతున్నారని, వారికి ఆవులు లేదా గేదెలు ఉచితంగా పంపిణీ చేయాలని లోకేష్ను కోరారు. దీనిపై స్పందించిన ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో యాదవులతోపాటు అన్ని బిసి కులాలను సిఎం జగన్ తీవ్ర నిర్లక్ష్యంచేశారన్నారు. బిసి సబ్ ప్లాన్ నిధులు రూ.75,790 కోట్లు దారిమళ్లించారని, కులానికొక కుర్చీలేని కార్పొరేషన్ ఏర్పాటు చేసి తీరని అన్యాయం చేశారని విమర్శించారు. టిడిపి హయాంలో యాదవ కార్పొరేషన్ ద్వారా రూ.278 కోట్లు, పశు సంవర్ధకశాఖ ద్వారా జీవాల కొనుగోలుకు రూ.395 కోట్లు ఖర్చు చేశామని చెప్పారు. టిడిపి వచ్చాక 22 గొర్రెలను యూనిట్గా తీసుకుని పంపిణీ చేస్తామని, బీమా సౌకర్యం కల్పిస్తామని, సబ్సిడీపై ఆవులు, గొర్రెలు అందిస్తామని ప్రకటించారు. జీవాలను ప్రకృతి వైపరీత్యాల నుండి కాపాడుకునేందుకు షెడ్లు ఏర్పాటు చేస్తామని, వ్యాధినివారణ మందులు, దోమతెరల పంపిణీకి చర్యలు తీసుకుంటామని, యాదవులు ఆర్థికంగా స్వావలంబన సాధించేందుకు కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలందజేస్తామని హామీ ఇచ్చారు.

టిడిపిలోకి వైసిపి సీనియర్ నేతలు

ఉంగుటూరుకు వైసిపి సీనియర్ నేతలు ఆ పార్టీకి గుడ్ బై చెప్పి లోకేష్ సమక్షంలో టిడిపిలో చేరారు. యువగళం పాదయాత్రలో భాగంగా ఉంగుటూరు నియోజకవర్గంలో పర్యటిస్తున్న లోకేష్ను వారంతా కలిసి పార్టీలో చేరారు. టిడిపి కండువా కప్పి వారిని సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో వేగేశ్న రంగరాజు, సోడింపల్లి రాజంరాజు, పచ్చ కృష్ణ, నూకల వెంకటేష్, పెన్మెత్స శ్రీనివాసరాజు, తమ్మిన నాగేశ్వరావు ఉన్నారు.



బిసి ప్రతినిధుల ముఖాముఖీలో మాట్లాడుతున్న లోకేష్

బిసి ప్రతినిధులతో ముఖాముఖీ

ఉంగుటూరులో బిసి సామాజికతరగతి ప్రతినిధులతో లోకేష్ ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ యాదవులకు జగన్ ప్రభుత్వం ఎలాంటి సాయమూ చేయడం లేదన్నారు. టిడిపి హయాంలో రజకులకు పనిముట్లు ఇచ్చారని, జగన్ ప్రభుత్వం రజక సామాజికతరగతిని నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. కళింగ కులస్తులకు రాజకీయ అవకాశాలు దక్కడం లేదని, టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే తమను ఆదుకోవాలని కోరారు. జగన్ ప్రభుత్వం మత్స్యకారుల పొట్ట కొట్టిందని, చెరువులు వేలం పెట్టి తమ చెరువులు లాక్కున్నారని, కొల్లేరుపై ఆధారపడిన బిసిలు అన్యాయానికి గురైయ్యారని తమను ఆదుకోవాలని కోరారు.

దీనిపై లోకేష్ మాట్లాడుతూ బిసిలను పేదరికం నుండి బయటకి తీసుకురావడమే తమ విధానమన్నారు. బిసిలకు పుట్టినిల్లు టిడిపి అని, వారికి రాజకీయ, ఆర్థిక స్వాతంత్ర్యం వచ్చింది టిడిపి ఆవిర్భావం తరువాతేనని తెలిపారు. బిసిలకు 24 శాతం రిజర్వేషన్లు ఇచ్చింది ఎన్టిఆర్ అని తెలిపారు. పటేల్ పట్వారీ వ్యవస్థను రద్దు చేశామని, చంద్రబాబు బిసి రిజర్వేషన్లను 34 శాతానికి పెంచారన్నారు. ఆదరణ పథకం ప్రవేశ పెట్టి కుల వృత్తులను కాపాడామన్నారు. తమ హయాంలో బిసిలకు కీలక పదవులిచ్చామని, బిసి సబ్ ప్లాన్, కార్పొరేషన్ ద్వారా ప్రతిఏడాదీ బిసిలకు రూ.మూడు వేల కోట్లు ఖర్చు పెట్టామని చెప్పారు. సిఎం జగన్ బిసిలకు 10 శాతం రిజర్వేషన్లు తగ్గించి 16 వేల మందిని పదవులకు దూరం చేశారన్నారు. జగన్ పాలనలో ఒక్క బిసికి రుణం రాలేదని విమర్శించారు. బిసిలపై 26 వేల అక్రమ కేసులు పెట్టిన ఘనత కూడా జగన్ ప్రభుత్వానిదేనన్నారు. అమర్నాథ్ గౌడ్ని వైసిపి నాయకులు అత్యంత కిరాతకంగా చంపేశారన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే ప్రత్యేక బిసి రక్షణ చట్టం తీసుకొస్తామని ప్రకటించారు. న్యాయ పోరాటానికి అయ్యే ఖర్చు కూడా ప్రభుత్వమే భరిస్తుందన్నారు. టిడిపి హయాంలో రజకులకు ఇస్త్రీ పెట్లు, వాషింగ్మెషిన్లు అందించామని, ఈసారి ఉచితంగా విద్యుత్ కూడా అందిస్తామని చెప్పారు. దోబీ ఘాట్లపై రజకులకు పూర్తి హక్కులు కల్పిస్తామన్నారు. ప్రతీ ఏడాది ఆదరణ పథకం అమలు చేస్తామని, చేతి వృత్తులను కాపాడతామని హామీ ఇచ్చారు.

ధరలు తగ్గించండి.. ఉపాధి చూపండి

సచివాలయాల వద్ద సిపిఎం ఆందోళనలు

అధిక ధరలు నియంత్రించాలని, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై భారాలు ఉపసంహరించాలని కోరుతూ సమరభేరి పేరిట సిపిఎం చేపట్టిన ఆందోళనల్లో భాగంగా శనివారం జిల్లాలో పలు గ్రామ సచివాలయాల వద్ద ధర్నాలు నిర్వహించి అక్కడి అధికారులకు వినతిపత్రాలు అందజేశారు.



భీమవరంలో..

ప్రజాశక్తి - భీమవరం

కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ధరలను అదుపు చేయకుండా బడా వ్యాపారులు, కార్పొరేట్లకు కొమ్ముకాస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం ఆరోపించారు. స్థానిక 12వ వార్డులో అధిక ధరలను తగ్గించాలని, ప్రభుత్వ రంగాన్ని కాపాడాలని కోరుతూ టౌన్షిప్లో, సచివాలయం వద్ద ధర్నాలు నిర్వహించి సచివాలయ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భం గా బలరాం మాట్లాడుతూ ఇప్పటికే పెరిగిన ధరలతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతుంటే గోరుచుట్టుపై రోకటిపోటులా మోడీ జిఎస్టి పోటు తోడైందని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్యం, విద్య కోసం ప్రజలు లక్షల రూపాయలు ఖర్చు చేస్తూ అప్పుల పాలై వడ్డీ కోరల్లో చిక్కుకుని అప్పులు తీర్చలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేక హోదా, రైల్వే జోన్, పోలవరం నిధులు, వెనుకబడిన ప్రాంతాలకు నిధులపై కేంద్రాన్ని అడగడం మాని రాష్ట్ర ప్రభుతం ప్రజలపై విద్యుత్ చార్జీలు, ఆస్తి పన్ను, చెత్త పన్ను రూపంలో భారాలు మోపిందన్నారు. తక్షణం భారాలు ఆపి ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి బి.వాసుదేవరావు, నేతలు ఎం.వైకుంఠరావు, డి.నాగు, చెల్లబోయిన వెంకటేశ్వరరావు, కె.కృష్ణ, డి.త్రిమూర్తులు, నాగేశ్వరరావు, బొక్కా రాంబాబు, మంగ, రేణుక, గాలి ప్రభావతి, నలభద్రమ్మ, నాగలక్ష్మి, జ్యోతి పాల్గొన్నారు.



తాడేపల్లిగూడెంలో

తాడేపల్లిగూడెం: ప్రజల నెత్తిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెను భారాలు మోపుతున్నాయని సిపిఎం పట్టణ కార్యదర్శి కర్రి నాగేశ్వరరావు అన్నారు. సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం నాలుగో రోజు భాగ్యలక్ష్మీపేట, సీతారాంపేట, రామచంద్రరావుపేట, యాగర్లపల్లి, కొబ్బరితోటల్లో కరెంట్ బిల్లులు దగ్ధం చేశారు. ఈ కార్యక్రమాన్నుద్దేశించి సిపిఎం పట్టణ కార్యదర్శి కర్రి నాగేశ్వరరావు, నేత గొన్నాబత్తుల నాగేశ్వరరావు మాట్లాడుతూ మోడీ తొమ్మిదేళ్ల పాలనలో వంటగ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు విపరీతంగా పెంచారని, నిరుద్యోగ యువతకు ఒక్క ఉద్యోగం కూడా కల్పించలేదని విమర్శించారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మోడీ ప్రభుత్వ సూచనలతో విద్యుత్ సంస్కరణల పేరుతో ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం మోపుతున్నారన్నారు. ప్రజలపై భారాలు వేసే ప్రభుత్వాలకు పాలించే అర్హత లేదని వారన్నారు. కార్యక్రమంలో కరెడ్ల రామకృష్ణ, జవ్వాది శ్రీను, పోతు శ్రీను, శిద్దిరెడ్డి శేషుబాబు, పప్పల ప్రసాద్, తోట శ్రీను, పతివాడ నాగేంద్రబాబు, యడవల్లి వెంకన్న, కొమ్మిరెడ్డి ఉదయ్ పాల్గొన్నారు.

నరసాపురం టౌన్: అధిక ధరలు నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యాన పట్టణంలో 29వ వార్డు సచివాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ధర్నానుద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కవురు పెద్దిరాజు, పట్టణ కార్యదర్శి ముచ్చెర్ల త్రిమూర్తులు మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలు ఐక్యంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం సచివాలయంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నేతలు పొన్నాడ రాము, మల్లుగుంట బుల్లి మస్తాన్, తమ్మిశెట్టి నరసింహులు, పొట్లూరి ఆంజనేయులు, కొట్లపాటి మస్తాన్, కె.ఆదిలక్ష్మి పాల్గొన్నారు. 22వ వార్డు ఎన్టిఆర్ కాలనీలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని సిపిఎం ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు మాట్లాడుతూ కుళాయి వాటర్కు ప్రత్యామ్నాయంగా ట్యాంకర్ ద్వారా అందించే నీటిలో పురుగులు ఉంటున్నాయని జనం ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. తక్షణం ఎన్టిఆర్ కాలనీలో తాగునీటి సమస్య పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో నేతలు పొగాకు పూర్ణ, నోముల కొండ, పొన్నాడ రాము, పున్నని అప్పలనాయుడు పాల్గొన్నారు.



తణుకులో

గణపవరం: ధరలు ఆకాశాన్నంటుతున్నా మోడీ ప్రభుత్వం మొద్దు నిద్ర వీడటం లేదని సిపిఎం నేత పి.గోవింద్ విమర్శించారు. ధరల పెరుగు దలపై సేకరించిన సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని పంచాయతీ కార్యదర్శి బాలకృష్ణకు అందజేశారు. కార్యక్రమంలో గుత్తుల శ్రీను, దానయ్య పాల్గొన్నారు.

పెనుగొండ: సిద్ధాంతంలో కరెంటు ఆఫీస్ కాలనీవాసులకు పంచాయతీ రోడ్డు నుంచి ఆర్అండ్బి రోడ్డుకు వెళ్లే మార్గంలో కాల్వపై వంతెన నిర్మించాలని సిపిఎం మండల కార్యదర్శి ఎస్.వెంకటేశ్వరరావు కోరారు. ఈ మేరకు సిద్ధాంతం గ్రామ సచివాలయ కార్యదర్శికి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో నేతలు కడలి త్రినాథ్, ఎవి.పద్మావతిదేవి, ఏనుగుల నాగేశ్వరరావు, ఎ.దుర్గ, నక్కా వెంకటేశ్వర్లు, ఏనుగుల అరుణకుమారి, జడ్డు ధనలక్ష్మి పాల్గొన్నారు. వడలి సచివాలయం వద్ద నిర్వహించిన ఆందోళననుద్దేశించి సిపిఎం నేత వేడంగి సర్వేశ్వరరావు మాట్లాడారు. అనంతరం సచివాలయ కార్యదర్శికి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో నాయకులు తొంటా సత్యనారాయణ, చిటికెన శ్రీనివాసరావు, ఎస్.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

తణుకురూరల్: రేషన్ ద్వారా కందిపప్పు, నూనె వంటి అన్ని రకాల నిత్యావసరాలు అందించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి పివి.ప్రతాప్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పలు సచివాలయాల వద్ద నిరసనలు, ధర్నాలు నిర్వహించి వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడారు. కార్యక్రమంలో నేతలు గార రంగారావు, అడ్డగర్ల అజయకుమారి, కామన మునిస్వామి, వరలక్ష్మీ, గౌరిశంకరి, త్రిమూర్తులు, బ్రహ్మాజీ, శ్రీను వెంకటేశ్వరరావు, గణేష్, ఉష పాల్గొన్నారు.

ఆచంట: నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాల కల్పనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని సిపిఎం నేత సిర్రా నరసింహమూర్తి అన్నారు. అధిక ధరలు, విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని కోరుతూ పంచాయతీ సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు మానుకొండ వీర్రాజు, వర్ధనపు శ్రీరాములు, కొండేటి సత్యనారాయణ పాల్గొన్నారు.

భీమవరం రూరల్: ఉపాధి హామీకి బడ్జెట్లో నిధులు పెంచి 200 రోజులు ఉపాధి పనులు చూపాలని సిపిఎం మండల కన్వీనర్ ఇంజేటి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. తాడేరు గ్రామ సచివాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యాన ఆందోళన నిర్వహించి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తాడేరు గ్రామం మున్సిపాల్టీలో విలీనమైందనే పేరుతో రెండు సంవత్సరాలుగా ఉపాధి పనులు చూపకుండా పేదల పొట్ట కొట్టారన్నారు. కార్యక్రమంలో వేగి ప్రసాద్, బొండు నీలవేణి, చిటికెల దుర్గమ్మ, పాలా వరలక్ష్మి, డి.సుజాత పాల్గొన్నారు. తోకతిప్ప సచివాలయం వద్ద ఆందోళన నిర్వహించి పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల నాయకులు బొడ్డు లక్ష్మీపతి మాట్లాడగా పొన్నమండ నాగేశ్వరరావు, వి.మంగమ్మ పాల్గొన్నారు.



నరసాపురంలో

పెనుమంట్ర: ఎన్నికల ముందు ఇచ్చిన హామీకి భిన్నంగా అధికారంలోకొచ్చాక జగన్ ఏడుసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచడం దుర్మార్గమని సిపిఎం నేత కేతా పద్మజ అన్నారు. పొలమూరు గ్రామంలో 500 మందితో సంతకాలు సేకరించి శనివారం సచివాలయం-2లో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం గ్రామ కార్యదర్శి రాపాక ఆశీర్వాదం, నేతలు చింతపల్లి తిరుమలరావు, పెచ్చెట్టి సత్యనారాయణ, కట్టా సత్యనారాయణ, పంపన సూర్యనారాయణ పాల్గొన్నారు.

పెంటపాడు: ముదునూరు సచివాలయం వద్ద ప్రజా సమస్యలు పరిష్కరించాలని సిపిఎం ఆధ్వర్యాన ఆందోళన నిర్వహించి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి చిర్ల పుల్లారెడ్డి, సిరపరపు రంగారావు, బుద్ధన వెంకటలక్ష్మి మాట్లాడారు. కార్యక్రమంలో వడ్డీ సత్యనారాయణ, ఎం.బుల్లిరాజు, ఎల్లారావు, భావన వెంకటేశ్వరరావు, కాటంశెట్టి శేషగిరి, బుద్దన ధనరాజు పాల్గొన్నారు.

హక్కులపై అవగాహన అవసరం

సీనియర్ సివిల్ జడ్జి కె.ప్రకాష్బాబు

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

అసంఘటిత రంగ కార్మికులు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని సీనియర్ సివిల్ జడ్జి కె.ప్రకాష్బాబు అన్నారు. మండల న్యాయ సేవాసంస్థ ఆధ్వర్యంలో శనివారం స్థానిక రైల్వే స్టేషన్లో న్యాయసదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు తమకు అవసరమైన న్యాయపరమైన సలహాలు, సహాయం కోసం మండల న్యాయ సేవా కమిటీని సంప్రదించి ఉచిత న్యాయ సహాయం పొందవచ్చన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కె.అప్పిరెడ్డి, శిరిగినీడి విజయకృష్ణ, సిహెచ్.ఇజ్రాయేల్రాజు, రైల్వే స్టేషన్ మాస్టర్లు భాస్కరరావు, నాగరాజు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రకాష్బాబు

గుడ్ టచ్, బ్యాడ్ టచ్పై అవగాహన ఉండాలి

ప్రజాశక్తి - భీమవరం రూరల్

ఆడపిల్లలు చిన్నతనం నుండి గుడ్ టచ్, బ్యాడ్ టచ్పై అవగాహన కలిగి ఉండాలని భీమవరం మూడో అదనపు జిల్లా జడ్జి పి.సత్యదేవి అన్నారు. శనివారం స్థానిక ఆదిత్య ఇఎంఐ స్కూల్లో ఒకటో తరగతి నుండి ఆరో తరగతి వరకు చదువుతున్న ఆడపిల్లలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్పై న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. న్యాయమూర్తి సత్యదేవి మాట్లాడుతూ ఆడపిల్లలు ఉన్నత విద్య అభ్యసించాలని సూచించారు. నేడు సమాజంలో మహిళలపై చోటుచేసుకుంటున్న శారీరక వేధింపులపై అవగాహన తప్పనిసరన్నారు. కార్యక్రమంలో అడ్వకేట్లు గాయత్రి, బి.పద్మ, సిడిపిఒ టికెవి.లక్ష్మికాంతం, స్కూల్ ప్రధానోపాధ్యాయులు టి.శ్రీనివాస్, యుగసుధ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సత్యదేవి

అంబేద్కర్ను ఆదర్శంగా తీసుకోవాలి

ఎస్సి కమిషన్ ఛైర్మన్ విక్టర్ ప్రసాద్

ప్రజాశక్తి - పాలకోడేరు

ప్రతి విద్యార్థి అంబేద్కర్ను ఆదర్శంగా తీసుకుని అత్యున్నత స్థానానికి ఎదగాలని ఎస్సి కమిషన్ ఛైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ అన్నారు. ఎస్సి, ఎస్టి విజిలెన్స్ మోనటరింగ్ కమిటీ సభ్యులు, గొరగనమూడి స్వామి జ్ఞానానంద జెడ్పి హైస్కూల్ తల్లిదండ్రుల కమిటీ ఛైర్మన్ పొన్నమండ బాలకృష్ణ ఆర్థిక సహకారంతో రూపొందించిన ఆ పాఠశాల డైరీని విక్టర్ ప్రసాద్ చేతుల మీదుగా విజయవాడలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ అంబేద్కర్ చదువు ద్వారానే దేశానికి అత్యున్నత రాజ్యాంగాన్ని అందించారన్నారు. బాలకృష్ణ తన సొంత ఖర్చులతో 150 మంది విద్యార్థులకు డైరీలను అందించడం అభినందనీయమన్నారు. ఎస్సి, ఎస్టి విజిలెన్స్ మోనటరింగ్ కమిటీ సభ్యులు బాలకృష్ణ మాట్లాడుతూ కార్పొరేట్, ప్రయివేటు పాఠశాలల్లో విద్యార్థులకు డైరీలు ఉంటాయని, ప్రభుత్వ పాఠశాలలో కూడా స్కూల్ డైరీ ఉండాలనే ఉద్దేశంతో ఇది అందజేసినట్లు తెలిపారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో డైరీ విధానం ప్రభుత్వం అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో పివి.రావు మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు గుమ్మాపు సూర్యవరప్రసాద్, ఎపి హౌసింగ్ బోర్డ్ డైరెక్టర్ పెద్దపాటి పెద్దిరాజు, సొసైటీ అధ్యక్షులు కొర్రపాటి వీరాస్వామి పాల్గొన్నారు.



డైరీని ఆవిష్కరించిన విక్టర్ ప్రసాద్

ఓట్ల తొలగింపులో అప్రమత్తత తప్పనిసరి : కలెక్టర్

ప్రజాశక్తి - భీమవరం

ఓట్ల తొలగింపులో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓటర్ల జాబితా నుండి మృతులు, శాశ్వత వలసలు వెళ్లిన ఓటర్లను తొలగించే సమయంలో క్షేత్రస్థాయిలో విచారణ జరపాలని పేర్కొన్నారు. సంక్షిప్త సవరణ ఓటర్ల జాబితా రూపొందించే ప్రక్రియలో అధికారులు జాగ్రత్తలు వహించాలని తెలిపారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను విధిగా పాటించాలని సూచించారు. ఇతర కారణాలతో తొలగింపు జాబితాలోని గృహాలను కూడా పరిశీలించాలని పేర్కొన్నారు. సీజనల్ వ్యాధుల నుండి రక్షణ పొందేందుకు గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు. నివాసాల మధ్య మురుగునీరు, చెత్తా చెదారం నిల్వలు ఉండకుండా చూడాలని పేర్కొన్నారు. పంచాయతీ అధికారులు గ్రామాల్లో పర్యటించి పర్యావరణాన్ని పర్యవేక్షించాలని సూచించారు.




హరిత పట్టణంగా గూడెం

డిప్యూటీ సిఎం కొట్టు

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

పచ్చదనం వెదజల్లేలా తాడేపల్లి గూడెంను హరిత పట్టణంగా తీర్చిదిద్దనున్నట్లు డిప్యూటీ సిఎం కొట్టు సత్యనారాయణ వెల్లడిం చారు. రూ.90 లక్షలు విలువైన అభివృద్ధి పనులకు శనివారం ఆయన శంకుస్థాపన చేశారు. స్థానిక గొల్లగూడెం సెంటర్ నుంచి మాగంటి ఫంక్షన్ హాల్ వరకు రూ.50 లక్షల వ్యయంతో చేపట్టే ఫుట్పా త్లు, సుందరీకరణ పనులకు ఎస్విఆర్ సర్కిల్ వద్ద కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. అనం తరం రూ.40 లక్షలతో చేపట్టే సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం హౌసింగ్ బోర్డు పార్కులో ఏర్పాటు చేసిన సభలో మంత్రి కొట్టు పాల్గొన్నారు. 34, 35 వార్డులకు సంబంధించిన వాలంటీర్లు, సచివాలయ సెక్రటరీల తో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి కొట్టు మాట్లాడుతూ హౌసింగ్ బోర్డులో ఇప్పుడు శంకుస్థాపన చేసిన రూ.40 లక్షల విలువైన పనులే కాకుండా మరో రూ.25 లక్షలు సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణానికి మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. హౌసింగ్ బోర్డు ప్రాంతానికి తాగునీటి సమస్య కూడా శాశ్వత ప్రాతిపదికన పరిష్కరిం చేలా అమృ త్ పథకంలో ప్రత్యేకంగా పైపులైన్ వేస్తున్నామ న్నారు. వారం, పది రోజుల్లో ఈ పనులు పూర్తవుతా యని చెప్పారు. సెంటర్ డివైడర్లలో కూడా మొక్క లు వేస్తున్నామ న్నారు. అక్టోబర్ నెలాఖరు నాటికి టిడ్కో ఇళ్లు లబ్ధిదారులకు అందజేస్తా మన్నారు. విమానాశ్రయ భూములు ఆక్రమించుకున్న వారికి ఇంట్లో ఎన్ని కుటుంబాలు ఉంటే అన్ని కుటుంబా లకు 50 గజాల చొప్పున ఉచితంగా స్థలం ఇచ్చి ప్రభుత్వం ఇల్లు నిర్మించి ఇస్తుందన్నారు. దీనికి వారు ముందుకు రావాలని ఆయన కోరారు. జగన్ ఉంటేనే వాలంటీర్లు, సచివాలయ వ్యవస్థ ఉంటుం దని డిప్యూటీ సిఎం కొట్టు సత్యనారాయణ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాల్లో ఉమున్సిపల్ కమిషనర్ డాక్టర్ అనపర్తి శామ్యూల్, తాడేపల్లిగూడెం జెడ్పిటిసి ముత్యాల ఆంజనేయులు, వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు తెన్నేటి జగ్జీవన్, మాజీ జడ్పిటిసి ముప్పిడి సంపత్కుమార్, యువ నాయకులు కొట్టు విశాల్, వైస్ ఎంపిపి కట్టా రంగబాబు, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ బొడ్డు సాయిబాబా, మారంపల్లి ఉప సర్పంచి చిట్టిబాబు పాల్గొన్నారు.



శంకుస్థాపన చేస్తున్న మంత్రి కొట్టు



గార్డెన్‌ను ప్రారంభిస్తున్న చీఫ్ విప్ ప్రసాదరాజు

సుందరంగా మున్సిపల్ కార్యాలయ ప్రాంగణం

ప్రజాశక్తి - నరసాపురం టౌన్

మున్సిపల్ కార్యాలయ ప్రాంగణం వివిధ పూల మొక్కలు, అందమైన రంగు రంగుల మొక్కలతో పచ్చని లాన్ గడ్డితో సుందరంగా ఉంది. వాటర్ ఫౌంటేన్ జలపాతం ఆకర్షణగా నిలుస్తుంది. మొక్కలతో స్వాగతం పలుకుతూ ఆకర్షణగా ఉంది. ఈ సుందర గార్డెన్‌ను చీఫ్ విప్, ఎంఎల్ఎ ముదునూరి ప్రసాదరాజు శనివారం ప్రారంభించారు. కార్యాలయ సిబ్బంది, కార్యాలయానికి వచ్చేవారికి మానసిక ఆహ్లాదం అందించేలా గార్డెన్‌ను తీర్చిదిద్దినట్లు కమిషనర్ డాక్టర్ వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ వెంకటరమణ, వైస్ చైర్‌పర్సన్ నాగిని, వార్డ్ మెంబెర్స్, కో-ఆప్షన్ మెంబెర్స్ పాల్గొన్నారు.



వికలాంగుడికి త్రి చక్ర మోటార్ సైకిల్ అందిస్తున్న ఎంఎల్ఎ గ్రంధి శ్రీనివాస్

వికలాంగులకు త్రిచక్ర మోటార్ సైకిళ్లు పంపిణీ

ప్రజాశక్తి - భీమవరం రూరల్

ఎంఎల్ఎ గ్రంధి శ్రీనివాస్ క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలో కొత్తగా మంజూరైన పింఛన్లను పెన్షన్‌దారులకు శనివారం పంపిణీ చేశారు. వికలాంగులకు త్రి చక్ర మోటార్ సైకిళ్లు అందించారు. అనంతరం వైఎస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ రాజశేఖర్‌రెడ్డి సుదీర్ఘ పాదయాత్ర చేసి ప్రజల కష్టాలను నేరుగా తెలుసుకుని వాటిని శాశ్వత ప్రాతిపదికన పరిష్కరించేందుకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఎస్ ఛైర్మన్ వేంద్ర వెంకటస్వామి, పార్టీ నేతలు పాల్గొన్నారు.

పోడూరు : వైసిపి కార్యకర్తలందరూ సమిష్టిగా పనిచేస్తూ ముందుకు సాగాలని ఆ పార్టీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌ఛార్జి గుడాల గోపి పిలుపునిచ్చారు. మండలంలోని జిన్నూరు గ్రామంలో సొసైటీ ఛైర్మన్ డిటిడిసి బాబు ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం వద్ద శనివారం కొత్తగా మంజూరైన లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, పింఛన్లు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని అందించారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే సిఎం జగన్ లక్ష్యమన్నారు. పార్టీలకు, కుల, మతాలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు అందిస్తున్నామన్నారు. తొలుత గ్రామంలో వైసిపి కార్యకర్తలను డిటిడిసి బాబు గుడాల గోపికి పరిచయం చేశారు. అనంతరం ఆయనను పార్టీ కార్యకర్తలందరూ ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందించారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యులు గుంటూరి పెద్దిరాజు, ఎంపిపి సబ్బితి సుమంగళి సాగర్, సర్పంచి జమ్మూ బేబీ మహాలక్ష్మి, మండల ఇన్‌ఛార్జి కలిదిండి గణపతిరాజు, ఎఎంసి డైరెక్టర్ జమ్ము బుజ్జి, గ్రామ కమిటీ అధ్యక్షులు భూపతి రాజు సూర్పరాజు, బొండపల్లి గిరిజ, కడలి సూర్యచంద్రరావు, శెట్టి చినబాబు, చింతపల్లి రాధాకృష్ణ, పితాని సత్యప్రసాద్, తొండ శ్రీనివాస్, చాణిక్య శెట్టి, నాగరాజు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ కొబ్బరి దినోత్సవం

ప్రజాశక్తి - పాలకొల్లు

పాలకొల్లు ఎస్ఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో శనివారం ప్రపంచ కొబ్బరి దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.రాజరాజేశ్వరి మాట్లాడుతూ కొబ్బరి ఆర్థిక, ఆరోగ్య, ఆధ్యాత్మిక ఉపయోగాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ కృష్ణ, ఐక్యుఎసి కో-ఆర్డినేటర్ భద్రాచలం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రామకృష్ణ, వృక్షశాస్త్ర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేరాలు - ఘోరాలు

లైంగిక దాడికి పాల్పడ్డాడని వ్యక్తిపై మహిళ ఫిర్యాదు

ప్రజాశక్తి - వీరవాసరం

మండలంలోని రాయకుదురు గ్రామానికి చెందిన పినపరెడ్డి పెద్దిరాజు తనపై లైంగిక దాడికి పాల్పడ్డాడని కొనితివాడ గ్రామ పంచాయతీ గవరపాలేనికి చెందిన మహిళ వీరవాసరం పోలీసులకు శనివారం ఫిర్యాదు చేసింది. వీరవాసరం ఎస్ఐ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం... రాయకుదురు గ్రామానికి చెందిన పినపరెడ్డి పెద్దిరాజు గవరపాలేనికి చెందిన మహిళను వ్యవసాయ పనుల నిమిత్తం పిలిచి ఆమెతో పరిచయం పెంచుకున్నాడు. ఈ క్రమంలో వ్యవసాయ పెట్టుబడుల నిమిత్తం అవసరమని చెప్పి సదరు మహిళ బంగారు వస్తువులు పెద్దిరాజు తాకట్టు పెట్టాడు. ఈ క్రమంలో మహిళ తన నగలు తిరిగి ఇవ్వాలని కోరింది. నగలు ఇవ్వకుండా 2022 మే 11వ తేదీన పొలంలోని వ్యవసాయ షెడ్డుకు రమ్మని మాయమాటలు చెప్పి తనపై పెద్దిరాజు లైంగిక దాడికి పాల్పడ్డాడని బాధిత మహిళ ఫిర్యాదులో పేర్కొంది. అంతేకాకుండా అక్కడ జరిగిందంతా వీడియో తీసి, ఈ విషయాన్ని ఎవరికైనా చెప్తే ఆ వీడియోను సోషల్ మీడియాలో పెడతానని బెదిరిస్తున్నాడని మహిళ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ రమేష్ తెలిపారు.

గృహ హింసపై కేసు

ప్రజాశక్తి - ఉండి

మండలంలోని వాండ్రం గ్రామానికి చెందిన గేదెల జ్యోతి తన భర్త దుర్గాప్రసాద్, అత్తమామ, బావలపై ఇచ్చిన ఫిర్యాదు మేరకు వారిపై ఉండి పోలీసులు గృహ హింస కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... వాండ్రం గ్రామానికి చెందిన గేదెల దుర్గాప్రసాద్ వేరే మహిళతో అక్రమ సంబంధం పెట్టుకోవడంతో అతని భార్య గేదెల జ్యోతి నిలదీసింది. దీంతో తన భర్త, అత్తమామలు, బావ శారీరకంగా మానసికంగా వేధిస్తున్నారని జ్యోతి ఉండి పోలీసులకు శనివారం ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని ఎస్ఐ కె.గంగధరరావు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి - ఉండి

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి గాయాల పాలయ్యాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని ఉనుదుర్రు గ్రామానికి చెందిన సమిటి ప్రసాద్ తన కుమార్తెతో బైక్‌పై వ్యక్తిగత పని నిమిత్తం ఎండగండి వెళ్లి పని ముగించుకుని తిరిగి ఇంటికి బయలుదేరారు. ఈ క్రమంలో మార్గమధ్యంలో వారిని మరో ద్విచక్రవాహనదారుడు ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో సమిటి ప్రసాద్ కాలికి తీవ్ర గాయమైంది. స్థానికులు అతడిని భీమవరం ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రుని ఫిర్యాదు మేరకు ఉండి ఎస్ఐ కె.గంగాధరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

చిరస్మరణీయులు వైఎస్.రాజశేఖర్‌రెడ్డి

వర్ధంతి కార్యక్రమాల్లో వక్తలు



నరసాపురం టౌన్ : మాట్లాడుతున్న చీఫ్ విప్ ప్రసాదరాజు

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

వైఎస్ఆర్ హయాంలోనే రాష్ట్రం సుభిక్షంగా మారిందని ఉప ముఖ్యమంత్రి, దేవాదాయ ధర్మదాయ శాఖ కొట్టు సత్యనారాయణ అన్నారు. కీర్తి శేషులు వైఎస్.రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా మంత్రి కార్యాలయంలో వైఎస్ఆర్ చిత్రపటానికి, అనంతరం స్థానిక ఓవర్ బ్రిడ్జి సెంటర్‌లో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల మనసు గెలిచిన మహోన్నత వ్యక్తి డాక్టర్ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి అని కొనియాడారు. ఆయన మరణం రాష్ట్రానికే కాదు దేశానికే తీరని లోటన్నారు. అనంతరం స్థానిక ఆర్‌టిసి బస్టాండ్ వద్ద వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యులు ముత్యాల అంజనేయులు, పట్టణ కన్వీనర్ ధర్మరాజు పాల్గొన్నారు.



తాడేపల్లిగూడెంలో మాట్లాడుతున్న మంత్రి కొట్టు సత్యనారాయణ

నరసాపురం టౌన్ : మండలంలోని ధర్బరేవు గ్రామంలో, పట్టణంలోని చీఫ్ విప్ క్యాంపు కార్యాలయంలో, స్టీమర్ రోడ్డులో, మున్సిపల్ కార్యాలయంలో ఉన్న వైఎస్ఆర్ విగ్రహాలకు రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో నూతనంగా నిర్మించిన పార్కును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ మరణించి 14 ఏళ్లైనా ప్రజల గుండెల్లో ఇంకా జీవించే ఉన్నారన్నారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, మున్సిపల్ చైర్‌పర్సన్ వెంకటరమణ, వైస్ చైర్ పర్సన్ కామన నాగిని, వైస్ ఛైర్మన్ కొత్తపల్లి భుజంగరాయుడు, జెడ్‌పిటిసి సభ్యులు బొక్క రాధాకృష్ణ, తిరుమని బాపూజీ పాల్గొన్నారు.

గణపవరం : మాజీ ముఖ్యమంత్రి, కీర్తిశేషులు వైఎస్.రాజశేఖర్‌రెడ్డి రెడ్డి ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఉంగుటూరు ఎంఎల్ఎ పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు) అన్నారు. రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా శనివారం స్థానిక రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు దండు వెంకట రామరాజు, సర్పంచి మూరా అలంకారం, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు గాదిరాజు వెంకట సుబ్బరాజు(పెదబాబు), సూర్య బలిజ రాష్ట్ర కార్పొరేషన్ ఛైర్మన్ శెట్టి అనంతలక్ష్మి పాల్గొన్నారు.

ఉండి : వైసిపి ఉండి గ్రామ అధ్యక్షుడు కరిమెరక మల్లికార్జునరావు ఆధ్వర్యంలో ఉండి పోలీస్ స్టేషన్ వద్ద ఉన్న వైఎస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహం వద్ద నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో ఎంపిపి ఐందుకూరి శ్రీహరినారాయణ రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏడిద వెంకటేశ్వరరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం మిఠాయిలు, పండ్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ మైనారిటీ వెల్ఫేర్ డైరెక్టర్ కొర్లపాటి అనిత, గ్రామ సర్పంచి కమతం సౌజన్య బెన్హర్, రణస్థుల మహంకాళి, గుండాబత్తుల సుబ్బారావు, కరిమెరక శివనాగ రాజు, బదురు బాలాజీ, శేషాద్రి శ్రీ వాస్, అందుకూరి రాజు, రాయి సతీష్, మల్లువలస సత్యనారాయణ, గెద్ద రవికుమార్, షేక్ కన్నా సాహెబ్ పాల్గొన్నారు.

పాలకోడేరు : మండలంలోని విస్సాకోడేరు రావిచెట్టు సెంటర్‌లో వైఎస్ఆర్ విగ్రహానికి ఎంపిపి భూపతిరాజు సత్యనారాయణరాజు (చంటిరాజు), సర్పంచి బొల్ల శ్రీనివాస్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కో-ఆప్షన్ సభ్యురాలు డాక్టర్ డి.ఆర్.స్వర్ణలత, ఎంపిటిసి సభ్యులు గాంధీ, సొసైటీ ఛైర్మన్ గెద్దం జోషి పాల్గొన్నారు. గొల్లలకోడేరులో పార్టీ గ్రామ అధ్యక్షులు చేకూరి రాజానరేంద్ర వర్మ, కోరుకొల్లులో ఆక్వా అటవీ సంస్థ డైరెక్టర్, తణుకు నియోజకవర్గ పరిశీలకులు మంతెన యోగేంద్ర కుమార్ (బాబు) రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కోరుకొల్లు, మైప గ్రామాల్లో నూతనంగా మంజూరైన 32 పెన్షన్లను అందించారు. తడి, పొడి చెత్త వేసుకునే డబ్బాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి ఆంజనేయరాజు, తిరుపతిరాజు పాల్గొన్నారు.

వీరవాసరం : మండలంలోని నవుడూరులో ఎంఎల్‌సి కవురు శ్రీనివాస్ ఆధ్వర్యంలో, వీరవాసరంలో పట్టణ అధ్యక్షుడు నూకల కనకరావు ఆధ్వర్యంలో, రాయకుదురు గెద్దం భాస్కరావు ఆధ్వర్యంలో వైఎస్ఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో వీరవాసరం వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ గొలగాని సత్యనారాయణ, సర్పంచులు చికిలే మంగతాయారు, నల్లిమిల్లి వేణుక, వైసిపి నాయకులు మానుకొండ ప్రదీప్‌కుమార్ పాల్గొన్నారు.

పాలకొల్లు : గాంధీ బొమ్మ సెంటర్ వద్ద వైఎస్ఆర్ విగ్రహానికి వైసిపి పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌ఛార్జి గుడాల గోపి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు, స్థానిక 24, 25 వార్డుల్లో పేదలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిసి కమిషన్ మెంబర్ ఆనందప్రకాష్, గుణ్ణం నాగబాబు, యడ్ల తాతాజీ, చందక సత్తిబాబు, కర్రా జయసరిత, చంద్రకళ పాల్గొన్నారు.

కాళ్ల : పెదమిరంలో పేదలకు డిసిసిబి ఛైర్మన్, వైసిపి ఉండి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పివిఎల్ నరసింహరాజు చేతులమీదుగా 150 మందికి దుస్తులు, పండ్లు పంపిణీ చేశారు. సర్పంచి దొక్కు సోమేశ్వరరావు ఆర్థిక సహకారంతో పేదలకు దుస్తులు, యాపిల్ పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి జవ్వాది లీలా కిషోర్, టిటిడి మాజీ సభ్యుడు గోకరాజు రామరాజు, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్ పాతపాటి వెంకట శ్రీనివాసరాజు(వాసు), ఎంపిపి పి.శిరీష విశ్వనాథరాజు, మండల కో ఆప్షన్ సభ్యుడు జార్జ్ బెనర్ పాల్గొన్నారు.

పోడూరు : తూర్పుపాలెంలోని ఎంఎల్ఎ చెరుకువాడ శ్రీరంగనాథరాజు క్యాంపు కార్యాలయంలో వైఎస్ఆర్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. శ్రీరంగనాథరాజు ఆధ్వర్యంలో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కొత్తగా మంజూరైన పింఛన్లను పెన్షన్‌దారులకు అందించారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యులు గుంటూరి పెద్దిరాజు, కర్రి వెంకటలక్ష్మి, ఎఎంసి ఛైర్మన్ సిల్లి లావణ్య, ఎంపిపి సుమంగళి పాల్గొన్నారు.

మొగల్తూరు : వైసిపి గ్రామ అధ్యక్షుడు కుక్కల కృష్ణమోహన్ ఆధ్వర్యంలో స్థానిక పంచాయతీ కార్యాలయం సమీపంలో ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి అభిమానులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సర్పంచి పడవల మేరీ సత్యనారాయణ, ఉప సర్పంచి బోణం నరసింహారావు, సంకు రాము, చిక్కాల చిన్ని, దొరబాబు, గురుజు చిన్ని చంటి పాల్గొన్నారు.

ఆచంట : నియోజకవర్గ కేంద్రమైన ఆచంటలో నిర్వహించిన వైఎస్ఆర్ వర్ధంతి కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి వైట్ల కిషోర్‌కుమార్ పాల్గొని మాట్లాడారు. అనంతరం పేదలకు పండ్లు, రొట్టెలు అందించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని ఆచంట, కొడమంచిలి, పెనుమంచిలి, ఆచంట వేమవరం, వల్లూరు పలు గ్రామాల్లో వైఎస్ఆర్ వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు. ఆసుపత్రిలో రోగులకు పండ్లు అందించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ చిల్లే లావణ్య, గ్రామాల సర్పంచులు కోట సరోజిని వెంకటేశ్వరరావు, సుంకర సీతారాం, జక్కంశెట్టి చంటి, సుబ్బారావు పాల్గొన్నారు.

గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం పంపిణీ

ప్రజాశక్తి - పెనుమంట్ర

ఎంఎల్ఎ చెరుకువాడ శ్రీరంగనాథరాజు స్ఫూర్తితో ఆసుపత్రిలో గర్భిణులకు, బాలింతలకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పెనుమంట్ర ఆరోగ్య కేంద్ర అభివృద్ధి కమిటీ ఛైర్మన్, ఎంపిపి కర్రి వెంకటనారాయణ రెడ్డి (వాసురెడ్డి) అన్నారు. స్థానిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణులకు, బాలింతలకు ప్రొటీన్ పౌడర్, బ్రెడ్, ఆపిల్ వంటి పౌష్టికాహారం కిట్లను ఎంపిపి కర్రి వెంకటనారాయణ రెడ్డి (వాసురెడ్డి) తల్లి కమల జ్ఞాపకార్థంగా పంపిణీ చేశారు. పొలమూరు, పెనుమంట్ర, మాముడూరుతో పాటు పలు గ్రామాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గరువు ఆరోగ్య కేంద్రంలో వాసురెడ్డి మాట్లాడుతూ సుమారు 14 నెలలుగా ఈ సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. గర్భిణులకు, బాలింతలకు ప్రతినెలా పౌష్టికాహారం అందిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె.లావణ్య, డాక్టర్ సంతోష్‌రెడ్డి, ఎఎంసి ఛైర్మన్ వెలగల వెంకటరమణ (మిస్సమ్మ), వైస్ ఎంపిపి వాసంశెట్టి కిరణ్, మండల కన్వీనర్ గూడూరి దేవేంద్రుడు, వైసిపి పెనుమంట్ర గ్రామ అధ్యక్షుడు తేతలి సుధీర్‌రెడ్డి, గరువు సర్పంచి ముదునూరి నాగరాజు, మండల సర్పంచుల ఛాంబర్ మండల అధ్యక్షుడు తమనంపూడి వీరెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి మండల కమిటీ ఛైర్మన్ కొవ్వూరి చిన్నారెడ్డి , మార్టేరు ఎంపిటిసి-1 కర్రి అనురాధ, జుత్తిగ, వెలగలవారిపాలెం ఎంపిటిసి సభ్యులు మాండ్రు శాంత కుమారి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



గర్భిణులకు, బాలింతలకు పండ్లు, రొట్టెలు అందిస్తున్న ఎంపిపి వాసురెడ్డి



పోటీలను నిర్వహిస్తున్న క్లబ్ సభ్యులు

విద్యార్థులకు పలు పోటీలు

ప్రజాశక్తి - పాలకొల్లు రూరల్

పాలకొల్లు రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ పెనుమాక రామ్మోహన్‌రావు ఆధ్వర్యంలో నెలరోజుల పాటు ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించనున్నారు. శనివారం మొదటిరోజు ఉల్లంపర్రు మాంటిస్సోరిస్ స్కూల్‌లో నిర్వహించిన పోటీలను పాలకొల్లు మున్సిపల్ కమిషనర్ విఆర్ఎస్.శేషాద్రి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. వివిధ పాఠశాలల నుంచి వచ్చిన 66 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. పోటీల్లో గెలుపొందిన వారికి ముగింపు కార్యక్రమంలో బహుమతులు ఇవ్వనున్నట్లు పెనుమాక రామ్మోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ రావాడ సతీష్, మద్దాల వాసు, క్లబ్ చార్టెడ్ సెక్రటరీ మద్దాల రాంప్రసాద్, జిల్లా డైరెక్టర్ చంద్రక రాము, మాజీ ప్రెసిడెంట్ ముత్యాల శ్రీనివాసరావు, మైగాపుల రాంబాబు, మున్సిపల్ డిఇ సాంబశివుడు, టిపిఒ వీరబ్రహ్మం, రోటరీ సభ్యులు పోతాబత్తుల సత్యనారాయణ, కానూరు ప్రభాకరరావు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసుల పరిష్కారానికి కృషి

సీనియర్ సివిల్‌జడ్జి బి.అప్పలస్వామి

ప్రజాశక్తి - భీమవరం రూరల్

జాతీయ లోక్ అదాలత్ ద్వారా ఎక్కువ కేసులు పరిష్కారమయ్యేలా కృషి చేయాలని సంబంధిత శాఖల అధికారులను, న్యాయవాదులను సీనియర్ సివిల్ జడ్జి బి.అప్పలస్వామి కోరారు. స్థానిక సీనియర్ సివిల్ జడ్జి కోర్టు హాలులో శనివారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల తొమ్మిదో తేదీ శనివారం జాతీయ లోక్ అదాలత్‌ను భీమవరం కోర్టు ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. 5,680 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, జాతీయ లోక్ అదాలత్‌కు 1,211 కేసులు రాజీకి అనుకూలంగా ఉన్నాయని గుర్తించామని చెప్పారు. ఇప్పటికే మూడు న్యాయ విజ్ఞాన సదస్సులు, పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించి జాతీయ లోక్ అదాలత్ గురించి అవగాహన కల్పించామన్నారు. పది రూరల్ గ్రామాల్లో పారాలీగల్ వాలంటీర్ల ద్వారా విస్తృతంగా ప్రచారం చేసినట్లు చెప్పారు. ప్రతి రోజు ప్రీ లోక్ అదాలత్ సిట్టింగ్‌లు నిర్వహిస్తున్నామన్నారు. ప్రీ లిటికేషన్ కేసుల ద్వారా యూనియన్ బ్యాంకు 130, స్టేటు బ్యాంక్ ఆఫ్ ఇండియా వంద, బిఎస్ఎన్ఎల్ 150, మొత్తం 380 కేసులు నమోదయ్యాయని తెలిపారు. గత జాతీయ లోక్ అదాలత్ ద్వారా 825 కేసులు పరిష్కరించినట్లు తెలిపారు. భీమవరంలోని సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, అడిషినల్ జిల్లా కోర్టు, ప్రిన్సిపల్ జూనియరు సివిల్ జడ్జి కోర్టు, ఒకటో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టుల్లో జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహించి వివిధ కేసులను విచారించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు లోక్ అదాలత్ నిర్వహణపై విస్తృత ప్రచారం కల్పించి ఎక్కువ కేసులు పరిష్కరమయ్యేలా తమ వంతు పాత్ర పోషించాలని సీనియర్ సివిల్ న్యాయమూర్తి బి.అప్పలస్వామి కోరారు. ఈ సమావేశంలో ఒకటో అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి.సురేష్‌బాబు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.వెంకటరమణరావు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

తణుకు రూరల్ : పెండింగ్ కేసుల రాజీకి పోలీసులు కృషి చేయాలని సీనియర్ సివిల్ జడ్జి కె.కృష్ణసత్యలత అన్నారు. రాష్ట్ర, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆదేశాల మేరకు ఏలూరు ఒకటో అదనపు జిల్లా జడ్జి జి.రామగోపాల్ ఆధ్వర్యంలో (4వ అదనపు జిల్లా జడ్జి ఎఫ్ఎసి) స్థానిక కోర్టు ఆవరణలో ఈ నెల తొమ్మిదో తేదీన నిర్వహించే జాతీయ లోక్‌అదాలత్‌లో ఎక్కువ కేసులు రాజీకి కృషి చేయాలని పోలీసులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి కె.కృష్ణసత్యలత మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్‌లో పోలీసు వారు బాగా కృషి చేసి ఎక్కువ సంఖ్యలో పెండింగ్ క్రిమినల్ కేసులు, కాంపౌండబుల్ కేసుల్లో కక్షిదారుల మధ్య రాజీకి కృషి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి పి.సాయిరామ్, ఒకటో అదనపు జూనియర్ సివిల్ జడ్జి పివిఎన్.రంజిత్‌కుమార్, స్పెషల్ మేజిస్ట్రేట్ పిఎస్.చిరంజీవిరావు, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

టిటిడి సభ్యులుగా నేడు మేకా శేషుబాబు ప్రమాణస్వీకారం

ప్రజాశక్తి - పాలకొల్లు

టిటిడి సభ్యునిగా ఆదివారం ప్రమాణ స్వీకారం చేయనున్న సందర్భంగా మేకా శేషుబాబు కుటుంబసమేతంగా శనివారం శ్రీవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారికి వేద పండితులు వేద ఆశీర్వచనం అందించి స్వామి వారి తీర్థప్రసాదాలను అందించారు.

ఉల్లంపర్రులో 'మహాశక్తి'

ప్రజాశక్తి - పాలకొల్లు రూరల్

మండలంలోని ఉల్లంపర్రు గ్రామంలో శనివారం మహాశక్తి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలందరూ ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేశారని మహిళా ఉపాధ్యక్షురాలు ద్రాక్షారపు జ్యోతి అన్నారు. చంద్రబాబు నాయుడు ప్రకటించిన మేనిఫెస్టోలో మహాశక్తి పేరుతో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. తల్లికి వందనంతో చదువుకుంటున్న పిల్లలందరికీ ఒక్కొక్కరికి సంవత్సరానికి రూ.15 వేలు, ఆడబిడ్డ నిధి 18 ఏళ్ల నుంచి 59 ఏళ్ల వయస్సు ఉన్న మహిళలందిరకీ ఒక్కొకరికి రూ.1,500, ప్రతి ఇంటికి ఉచితంగా మూడు గ్యాస్ సిల్లీండర్లు టిడిపి అధికారంలోకి రాగానే అందిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల విజయకుమారి, ఆకుల ధనలక్ష్మి, పితాని జాన్సీరాణి, తాళ్లూరి విజయలక్ష్మి, పరువు సుజాత, గూడూరి భవాని పాల్గొన్నారు.

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.No. 619/2022 in I.A.No. 808/2017 in O.S.No. 150/2017

Between:
Javvadi Naga Satyavathi
...Petitioner /Plaintiff
AND
Vulli Balarama Mani (Died) and Others
...Respondents /Defendants

I.A.No. 630/2022 in O.S.No. 150/2017

Between:
Javvadi Naga Satyavathi
...Petitioner /Plaintiff
AND
Vulli Balarama Mani (Died) and Others
...Respondents /Defendants

I.A.No. 631/2022 in O.S.No. 150/2017

Between:
Javvadi Naga Satyavathi
...Petitioner /Plaintiff
AND
Vulli Balarama Mani (Died) and Others
...Respondents /Defendants

2 to 4 Respondents /Defendants:

2nd Respondent /Defendant:
Vulli Naga Suresh, S/o. Naga Durga Prasada Rao, D.No.21-2112 (255), Near House Of Eeli Nanigaru, Old Town, Tadepalligudem.

3nd Respondent /Defendant:
Vulli Ramesh, S/o. Naga Durga Prasada Rao, D.No.21-2112 (255), Near House Of Eeli Nanigaru, Old Town, Tadepalligudem.

4nd Respondent /Defendant:
Vulli Surekha, D/o. Naga Durga Prasada Rao, W/o. Dr.Srinivasa Rao, D.No.21-2112 (255), Near House Of Eeli Nanigaru, Old Town, Tadepalligudem.

పై నెంబరు దావాలో పిటీషనరు /వాది గారు 1వ రెస్పాండెంటు /1వ ప్రతివాదిపై ప్రాంశరీ నోటు బాకీ వసూలు నిమిత్తం దావా దాఖలు చేసిన దర్మిలా 1వ రెస్పాండెంటు /1వ ప్రతివాది చనిపోవుట వలన 2 నుంచి 4 రెస్పాండెంట్లు /2 నుంచి 4 ప్రతివాదులు అయిన మిమ్మల్ని వారసులుగా చేర్చమని, Abatement ను రద్దు పర్చమని మరియు వారసులు చేర్పించుటలో అయిన ఆలస్యమును చెల్లించమని పిటీషనులు దాఖలు చేసిన దర్మిలా 2 నుంచి 4 రెస్పాండెంట్లు /ప్రతివాదులు అయిన మీకు శ్రీ కోర్టు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించియున్నప్పటికీ మీరు తీసుకొనని కారణముగా శ్రీ కోర్టు వారు పేపరు పబ్లికేషన్ ద్వారా నోటీసులు అమలు నిమిత్తం 2 నుంచి 4 రెస్పాండెంట్లు /ప్రతివాదులు అయి మీకు **ది.06-09-2023వ సం॥రం తేదీన వాయిదా రోజున మీరు ఉదయం గం॥ 10:30 ని॥లకు స్వయం గా గాని, వకీలు ద్వారా గాని హాజరు అయ్యి ఆక్షేపణలు ఉన్న ఎడల తెలుపుకోవలెను.** లేని ఎడల మీకు పరోక్షముగా తీర్మానించబడును.

వాయిదా తేది : ది.06-09-2023

ముద్దన శ్రీనివాసరావు
న్యాయవాది, తాడేపల్లిగూడెం.
సెల్: 99483 37320

ఘనంగా పవన్‌కల్యాణ్ పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ఆ పార్టీ తాడేపల్లిగూడెం నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొలిశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జనసేన నాయకులు, జనసైనికులు, జనసేన వీరమహిళలు పలు సేవా, సామాజిక కార్యక్రమాలు చేపట్టారు. శ్రీనివాస్ రక్తదాన శిబిరం ప్రారంభించారు. జిల్లా కార్యదర్శి మద్దాల మణికుమార్, ఐటి వింగ్ సభ్యులు ఏపూరి సాయి, జనసేన నాయకులు పెనుబోతుల బాలాజీ, జన సైనికులు కాలేజీ స్టూడెంట్స్ 30 మందికి పైగా రక్తదానం చేశారు. అనంతరం భవన నిర్మాణ కార్మికుల కోసం విందు ఏర్పాటు చేశారు. జువ్వలపాలెం జనసేన నాయకులు పాలూరి బూరయ్య, పాలూరి సందీప్ ఆధ్వర్యంలో ప్రభుత్వాసుపత్రిలో గర్భిణులకు బేబీ కిట్స్, హార్లిక్స్ సీసాలు, రోగులకు పండ్లు అందించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన శ్రీదేవి పుంత దాసు కుటుంబానికి రూ.20 వేలు అందించారు. జువ్వలపాలెం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. జనసేన జిల్లా నాయకులు రామిశెట్టి సురేష్, గుండుమోగుల సురేష్, మాదాసు ఇందు, కాపు సంక్షేమ యువసేన ఆధ్వర్యంలో స్థానిక తణుకు రోడ్ బస్టాండ్ వద్ద ఆటో కార్మికులకు యూనిఫామ్ చొక్కాలు అందించారు.

నరసాపురం టౌన్ : నరసాపురంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి, పిఎసి సభ్యులు, రాష్ట్ర మత్స్యకార వికాస విభాగ ఛైర్మన్ బొమ్మిడి నాయకర్ ఆధ్వర్యంలో పవన్‌కల్యాణ్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. వేములదీవి వెస్ట్ పంచాయతీ కాపులకొడప లో శ్రీ శైవ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నరసాపురం జనసేన పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేశారు. నియోజకవర్గంలోని వికలాంగులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. రెల్లి గ్రామాలను సందర్శించి మహిళలకు చీరలు అందించారు.

భీమవరం రూరల్ : జనసేన పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేశారు. రక్తదాన శిబిరం నిర్వహించి, మొక్కలు నాటి, పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. హౌసింగ్ బోర్డ్ కాలనీ, రెల్లి కాలనీల్లో మహిళలకు చీరలు అందించారు. ప్రకాశం చౌక్‌లో భవన నిర్మాణ కార్మికులకు భోజనం, వెంప గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు కొటికలపూడి గోవిందరావు (చినబాబు), జనసేన జిల్లా కార్యదర్శి పట్టణ అధ్యక్షులు చెన్నమల్ల చంద్రశేఖర్ మాట్లాడారు. జెపి రోడ్డులోని జనసేన పార్టీ నూతన కార్యాలయంలో జెడ్‌పిటిసి సభ్యులు గుండా జయప్రకాష్ నాయుడు ఆధ్వర్యంలో పవన్‌కల్యాణ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత పార్టీ కార్యాలయాన్ని, మెగా రక్తదాన శిబిరాన్ని మాజీ ఎంఎల్ఎ పులపర్తి రామాంజనేయులు ప్రారంభించారు. కేక్ కట్ చేసి మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. రక్తదానం చేసిన వారికి ప్రశంసా పత్రాలను, వృద్ధులకు, వికలాంగులకు దుస్తులు అందించారు.

ఉండి : ఉండి మెయిన్ సెంటర్‌లోని పంచముఖ దాసాంజనేయ స్వామి ఆలయం వద్ద జనసేన పార్టీ మండల అధ్యక్షులు యడవల్లి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పవన్‌కల్యాణ్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన నియోజకవర్గ ఇన్‌ఛార్జి జుత్తిగ నాగరాజు కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గేదెల నరసింహులు, పడమటి త్రిమూర్తులు, కురిటి అప్పారావు, కుచ్చు శివకృష్ణ, యర్రా రవి, అడపా గణేష్, మోపిదేవి హరి, నల్లమాటి రమేష్, తాడికొండ గోపి పాల్గొన్నారు.

పాలకొల్లు : జనసేన పట్టణ అధ్యక్షులు శిడగం సురేంద్ర, రాష్ట్ర కార్యదర్శి తులా రామలింగేశ్వరరావు సారథ్యంలో పాలకొల్లు లయన్స్ కమ్యూనిటీ హాలులో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ క్యాంపును ప్రముఖ సినీ నిర్మాత వాసు ప్రారంభించారు. పెద్ద ఎత్తున యువత రక్తదానం చేశారు. అనంతరం కేక్ కట్ చేశారు. బంగారు వారి చెరువు గట్టు వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

గణపవరం : జనసేన పార్టీ నాయకులు పత్సమట్ల ధర్మరాజు గణపవరంలో కేక్ కట్ చేసి స్థానికులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

కాళ్ల : సేవా దృక్పథంతో యువత రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని జనసేన పార్టీ ఉండి నియోజకవర్గ ఇన్‌ఛార్జి జుత్తిగ నాగరాజు అన్నారు. పవన్‌కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా కాళ్ల జనసేన పార్టీ కార్యాలయాన్ని శనివారం ప్రారంభించారు. ఎరుబండి రామాంజనేయులు, జనసేన పార్టీ గ్రామ కమిటీ, హోప్ ఛారిటబుల్ ట్రస్ట్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. భవన నిర్మాణ కార్మికులకు, పారిశుధ్య కార్మికులకు అన్న సమారాధన నిర్వహించారు. పారిశుధ్య కార్మికులకు రక్షణ కిట్లు అందించారు. చినఅమిరం అనాధాశ్రమంలో, మహాదేవప ట్నం వృద్ధాశ్రమంలో సుమారు 90 మందికి భోజనాలు ఏర్పాటు చేశారు. 80మంది యువకులు రక్తదానం చేశారు. పవన్ అభిమానులు, కాపు సంక్షేమ సంఘం హోప్ ఛారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో కాళ్లలో రక్తదాన శిబిరం నిర్వహించారు. 30మంది యువకులు రక్తదానం చేశారు.

మొగల్తూరు : మండలకేంద్రం మొగల్తూరులోని గాంధీ సెంటర్ ప్రాంతంలో చిరు, పవన్ అభిమానుల మండల శాఖ అధ్యక్షుడు దాసరి కృష్ణాజి ఆధ్వర్యంలో అభిమానులు ఏర్పాటు చేసిన కేక్‌ను జనసేన పార్టీ నరసాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొమ్మిడి నాయకర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లక్కు బాబి, ముక్కుగిరి, బొక్క చంటి, గన్నాబత్తుల కుమార్, వీర నరేష్, దగ్గుమిల్లి సాయి, దోసనపూడి సత్యనారాయణ ఉన్నారు.

పెనుమంట్ర : అయ్యప్ప స్వామి దీక్ష మందిరంలో రాష్ట్ర పిఎసి సభ్యులు, జనసేన ఆచంట నియోజకవర్గ ఇన్‌ఛార్జి చేగొండి సూర్యప్రకాష్ ఆధ్వ ర్యంలో మండల అధ్యక్షులు వెంకట కార్తీక్ అధ్యక్షతన మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. 21 మంది రక్తదానం చేశారు.

తణుకు : స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ తణుకు నియోజకవర్గ ఇన్‌ఛార్జి విడివాడ రామచంద్రరావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. అనంతరం పేదలకు దుప్పట్లు, బియ్యం, నిత్యావసర సరుకులు, రూ.పది వేల నగదు అందించారు.

ఆచంట : మండలంలో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కల్యాణ్ పుట్టినరోజు వేడుకలను ఆ పార్టీ నాయకులు శనివారం ఘనంగా నిర్వహించారు. ఆచంట రామేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆచంట కచేరి సెంటర్‌లో కేక్ కట్ చేశారు. వికలాంగులకు ట్రై సైకిల్ బహూకరించారు. వృద్ధులకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆచంట మండల అధ్యక్షులు జవ్వాది బాలాజీ శ్రీనివాస్, ఆచంట టౌన్ ప్రెసిడెంట్ నంబూరు విజయ, ఆచంట ఎంపిటిసి సభ్యులు దాసిరెడ్డి పుణ్యవతి, పెద్దమలం ఎంపిటిసి సభ్యులు తవిటిక ప్రసాద్ బాబు పాల్గొన్నారు.